17 వ వసంతంలోకి
సూర్య
నేటి దినపత్రిక
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 31 ఆగస్టు 2024 | పేజీలు 8

## గ్రీన్ కోవూరులో భాగస్వాములు కండి

- 30 ఏళ్ళ క్రితమే క్లీన్ అండ్ గ్రీన్ ద్వారా పర్యావరణ
- పరిరక్షణపై దృష్టి సారించిన చంద్రబాబు నాయుడు
- పర్యావరణ ఉద్యమ కారిణి సాలుమరద తిమ్మక్క స్ఫూర్తితో ఇంటికో చెట్టు నాటండి
- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి 8లో



చెట్లు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత కూడా చూడాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు.

# ప్రతి ఒక్కరూ.. 3 మొక్కలు నాటాలి

- నెల్లూరు రూరల్ నియోజకవర్గం కొత్తూరు వద్ద ఉన్న నగర వనంలో అట్టహాసంగా వనమహోత్సవం
- నెల్లూరులో నగర వనం 2014-19 టీడీపీ హయాంలోనే మొదలుపెట్టాం
- మనిషి మనుగడకు, జీవనానికి నీటి ఆవశ్యకత ముఖ్యం
- చెట్లను నరికేయడం వలన ఏర్పడుతున్న నీటి కొరత
- ఇండియాలో 21.7 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 23 శాతం, నెల్లూరులో 21.4 మాత్రమే గ్రీనరీ
- అమరావతి రాజధానిలో ఆరు పార్కులున్నాయి
- రాష్ట్రంలో పార్కులు, గ్రీనరీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి
- వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి, కోటంరెడ్డి, కాకర్ల, అధికారులు
- నగరవనంలో భూమి పూజ చేసి మొక్కలు నాటిన మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు
- నగర వనమంతా కలియ తిరిగిన మంత్రి నారాయణ
- నగర వనంలో పిల్లలతో కలిసి ఆటలాడుతూ, వారితో భుజించిన మంత్రి నారాయణ




**వన మహోత్సవ వేడుకల్లో పిలుపునిచ్చిన మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

*నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :*

ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఆంధ్ర రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లా రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొత్తూరులో నగరవనంలో ఆహ్లాద కరమైన వాతావరణంలో అట్టహాసంగా వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వనమహోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ హాజరయ్యారు. భారీగా హాజరైన విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి వనమహోత్సవంలో భాగంగా నగరవనంలో భూమిపూజ చేసి మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మొక్కలు నాటారు. అనంతరం నగరవనం ఆర్ట్ గ్యాలరిని ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి తిలకించారు. నగర వనమంతా కలియ తిరుగుతూ ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడకు విచ్చేసిన పిల్లలతో, విద్యార్థులతో మంత్రి నారాయణ కాసేపు సరదాగా గడిపారు. పిల్లలతో కలిసి మంత్రి ఆటలాడారు, విద్యార్థులతో కలిసి -మిగతా 2లో

## జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ



## పోలీస్ కార్యాలయంలో.. వన మహోత్సవం

మొక్కలు నాటిన ఎస్పీ కృష్ణకాంత్ 8లో



## ఖలీల్ అహ్మద్‌ను పరామర్శించిన మాజీ మంత్రి కాకాని



**నెల్లూరు వైద్యం, మేజర్‌న్యూస్ :** గుండెపోటుతో మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నెల్లూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్య ర్థి మహమ్మద్ ఖలీల్ అహ్మద్‌ను మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని జెండా వీధిలోని నగర వైసిపి ఇన్చార్జి మహమ్మద్ ఖలీల్ అహ్మద్ నివాసం చేరుకున్న మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆయన ఆరోగ్యంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక మైనారిటీ నాయకులు, తదితరులు ఉన్నారు.

# ఇక కార్పొరేటర్ల వంతు..!

- ఫోర్జరీ కేసులో కదులుతున్న డొంక
- ఇప్పటికే జయవర్ధన్ ప్రధాన అనుచరుడు శివకృష్ణతో పాటు ఇద్దరు టీపీఓల అరెస్టు
- కార్పొరేటర్ల ఒత్తిడి వల్లే చేశామని విచారణలో వెల్లడించినట్లు సమాచారం
- ఇప్పటికే పరారీలో ఉన్న జయవర్ధన్



*నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :*

నెల్లూరు నగరంలో సంచలనం సృష్టించిన కార్పొరేషన్ కమిషనర్ల సంతకాల ఫోర్జరీ అంశానికి సంబంధించిన కేసు పలు మలుపులు తిరుగుతోంది. నగర మేయర్ పొట్లూరి స్రవంతి భర్త జయవర్ధన్‌తో పాటు ఇప్పటికే ఈ కేసులో మొత్తం 7 మంది నిందితులు కాగా వీరిలో మేయర్ భర్త ప్రధాన అనుచరుడు శివ కృష్ణతోపాటు టీపీఓ దేవేందర్, ప్రవీణ్ లను ఇప్పటికే అరెస్టు చేశారు. ఈ కేసులో ఓ ప్రైవేట్ ఇంజనీర్ తో పాటు ప్రధానంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న జయవర్ధన్ అరెస్టు చేయాల్సి ఉంది. ఇప్పటికే అరెస్టు చేసిన వారిని పోలీసులు, కార్పొరేషన్ అధికారులు తమదైన శైలిలో విచారించగా కీలకమైన విషయాలు వెల్లడించారు. సుమారు 80 ఫైళ్లకు సంబంధించి ఫోర్జరీ జరిగినట్లు గుర్తించారు. ఈ 80 ఫైళ్ల వెనకాల ఎవరెవరు ఉన్నారని అంశంపై పోలీసు అధికారులు లోతుగా విచారణ జరిపారు. దీనిపై నిందితులు మేయర్ భర్త జయవర్ధన్, అప్పటి అధికార పార్టీ నేతలు పాటు కొందరు కార్పొరేటర్లు ఒత్తిడి తీసుకొని వచ్చి చేయించినట్లు విచారణలో తెలిపినట్లు సమాచారం. ఇప్పటికే కార్పొరేషన్ కమిషనర్ ఇచ్చిన షోకాజ్ నోటీసులో కూడా కార్పొరేషన్ ఉద్యోగులు పలు అంశాలను ఒప్పుకున్నారు. మేయర్ భర్త జయవర్ధన్‌ను ఇప్పటివరకు పోలీసులు అరెస్టు చేయకపోవడంతో పలు విమర్శలు తలెత్తుతున్నాయి. నెల్లూరు నగరం నుంచి ఆయన పరారై చెన్నై బెంగళూరుతో పాటు పలు ప్రాంతాలలో తలదాచుకుంటున్నారు.

**తెర వెనక పాత్రదారుల అరెస్టుకు రంగం సిద్ధం :**

నెల్లూరు కార్పొరేషన్‌కు సంబంధించి -మిగతా 2లో

### జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ హార్బర్‌ను

# వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ






**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని తీర ప్రాంత మత్స్యకారుల చిరకాల కోరికను నెరవేరుస్తూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను వర్చువల్ విధానంలో మహారాష్ట్రలోని పాల్ఘర్ నుండి శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, కావలి ఎమ్మెల్యే డివి కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ కె.కార్తిక్ కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో 288.8 కోట్ల వ్యయం తో 76.89 ఎకరాల్లో నిర్మించిన ఫిషింగ్ హార్బర్‌ను భారత ప్రధాని జాతికి అంకితం చేశారన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా స్థానికంగా ఉన్న మత్స్యకారులు జాయింట్ లయబిలిటీ గ్రూప్ గా ఏర్పడితే, కేవలం 10 శాతం లబ్ధిదారులు భరించేలా మిగిలిన మొత్తం బ్యాంకుల ద్వారా రుణాలు అందించే ఏర్పాటు చేసామని, ఇందులో 40శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. దీని ద్వారా మేకనైజ్డ్ బోట్లు కొనుగోలు చేయవచ్చన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని తీర ప్రాంతంలో ఉన్న 9 మండలాల మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు 36 మంది మత్స్యకారులు మాత్రమే తమ ఆసక్తిని వ్యక్తం చేశారన్నారు. గతంలో అనుభవం లేకపోవడంతో మత్స్యకారులు భయపడుతున్నారని, వారు అపోహలు వీడి ముందుకు వస్తే అందరికీ అందించడానికి సాధ్యమవుతుందన్నారు. అదేవిధంగా బయటివారు ఫిషింగ్ చేయకుండా స్థానికంగా ఉన్నటువంటి మత్స్యకారులతోనే ఫిషింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కావలి ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతూ, నూతన శకానికి నాంది పలికిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులకు కావలి నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలన్నారు. మత్స్యకారులు వేటకు సుదూర ప్రాంతాలకు పోనవసరం లేకుండా వలసలు నివారిస్తూ, స్థానికంగానే చేపల వేట సాగించేందుకు ఇన్నాళ్లుగా పడుతున్న ఇబ్బందులు నేటితో ముగిశాయన్నారు. కావలి నియోజక వర్గానికి మణిహారం లాంటి జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. ఈ హార్బర్ నిర్మాణం ద్వారా సంవత్సరానికి 40 వేల టన్నుల మత్స్య సంపదను వెలికి తీయవచ్చునన్నారు. హార్బర్ ఆధారిత పరిశ్రమలు త్వరలోనే వస్తాయన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత్వంతో రామాయపట్నం పోర్టు నిర్మాణం, ప్రతిపాదిత విమానాశ్రయ నిర్మాణం తో కావలి నియోజకవర్గం త్వరలోనే పారిశ్రామిక వాడగా అవతరిస్తుందన్నారు. అనంతరం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని కలెక్టర్, ఎంఎల్ఏ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జేడీ నాగేశ్వ రరావు, జువ్వలదిన్నె సర్పంచ్ అంకమ్మ, బోగోలు జడ్పీటిసి సులోచనమ్మ, మత్స్యకారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ.. మూడు మొక్కలు నాటాలి

*(మొదటి పేజీ తరువాయి)*

మంత్రి నారాయణ భుజించారు. మంత్రి తమతో సరదాగా ఉండడంతో అక్కడికి విచ్చేసిన విద్యార్థుల ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. మంత్రి నారాయణతో కలిసి సెల్ఫీలు దిగేందుకు పిల్లలు, పెద్దలు పోటీ పడ్డారు. విద్యార్థుల కోరిక మేరకు మంత్రి నారాయణ వారందరికి ఇచ్చిన టోపీలపై ఆటోగ్రాఫ్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు.

రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. 2014 నుంచి 2019 సమయంలో నగర వనాన్ని తెలుగుదేశం ప్రభుత్వంలోనే ప్రారంభించామన్నారు. మనిషి బతకాలంటే నీరు, చెట్లు ఎంతో అవసరమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు చెట్ల పాత్ర చాలా ఉందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు వన మహోత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇండియాలో 21.7 శాతం, ఆంధ్రలో 23 శాతం, నెల్లూరులో 25 శాతం గ్రీనరీ ఉందన్నారు. నెల్లూరు జిల్లాలో గ్రీనరీని పెంచుకునేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. దాని ద్వారా మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని తెలిపారు. నెల్లూరు జిల్లాలో ఉన్న ఆరు నగర వనాల డెవలప్‌మెంట్‌కు కలెక్టర్‌తో రివ్యూ చేపట్టనున్నట్లు తెలిపారు. అమరావతి రాజధానిలో ఆరు పబ్లిక్ పార్కులున్నాయని, వాటి డెవలప్‌మెంట్‌కు కూడా వేగవంతంగా పనులు చేపడుతున్నామని చెప్పారు. నెల్లూరులో ఉండే నగర వనాలు రాష్ట్రంలో నెంబర్ ఒన్‌గా ఉండేలా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తామని మంత్రి నారాయణ తెలియజేశారు. అనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో అధికారులు, పిల్లలతో ప్రతిజ్ఞ చేయించిన అనంతరం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో వన మహోత్సవం అట్టహాసంగా జరిగిందన్నారు. నగర వనం 330 ఎకరాల్లో గత టిడిపి ప్రభుత్వంలో మంత్రి నారాయణ ఆదేశాలతో ఏర్పాటు చేశామని చెప్పారు. 2019 ప్రభుత్వంలోకి వచ్చిన వైసిపీ ప్రభుత్వం నగరవనం నిర్లక్ష్యానికి గురైందని మండిపడ్డారు. మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా, నారాయణ మంత్రిగా వంద శాతం పనులు పూర్తి అయ్యి అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. మరో వారం రోజుల్లో మంత్రి నారాయణ చేతుల మీదుగా నగర వనం ప్రారంభోత్సవానికి నోచుకోనుందన్నారు. తదనంతరం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు నగరంలో మంత్రిగా నారాయణ పార్కులు అభివృద్ధి చేశారని కొనియాడారు. కాలుష్యం వలన ప్రపంచం నాశనం అవుతుందని, చెట్లు నరికివేత వినాశానికి మానవాళి కారణమన్నారు. ప్రజలు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మన మీద ఉందని తెలిపారు. లేఅవుట్ల పేరుతో చెట్లు విచ్చలవిడిగా నరికేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లేఅవుట్లు వేస్తే పది పర్సెంట్ చెట్లు నాటే నిబంధన తీసుకురావాలని సోమిరెడ్డి కోరారు. మానవాళి భవిష్యత్ కోసం చెట్లు నాటవలసిన బాధ్యత మన అందరి మీద ఉందని పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ ఆనంద్‌తో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వనమహోత్సవ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, సర్వేపల్లి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, డీఎఫ్‌వో చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.





## ఇక కార్పొరేటర్ల వంతు !

*(మొదటి పేజీ తరువాయి)*

మొత్తం ఫోర్జరీ అయిన 80 ఫైళ్ళకు సంబంధించి తెర వెనక పలువురు కార్పొరేటర్ల పేర్లు వినిపిస్తున్న నేపథ్యంలో వారి అరెస్టుకు కూడా రంగం సిద్ధమైనట్టు సమాచారం. వారి పాత్ర ఎంతవరకు ఉందో నని ప్రస్తుతం పోలీసులు సమగ్రంగా విచారణ చేస్తున్నారు. కార్పొరేషన్‌లో జరిగిన కమిషనర్ల ఫోర్జరీ అంశం ఇంకా ఎవరెవరి స్థానాలను కదిలిస్తుందో వేచి చూడాల్సిందే.

## కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని పడమటినాయుడుపల్లి గ్రామంలో శుక్రవారం కుక్కల దాడిలో ఓ చుక్కల దుప్పి మృతి చెందింది. అటవీ ప్రాంతం నుండి నీటి దాహార్తిని తీర్చుకునేందుకు పడమటి నాయుడుపల్లిలోకి ప్రవేశించిన చుక్కల దుప్పిని గ్రామంలోని వీధి కుక్కలు వెంటాడి వేటాడి దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలైన చుక్కల దిప్పి అక్కడేకక్కడే మృతి చెందింది. దీంతో గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. వన్యప్రాణులు తరచూ మృత్యువాత పడుతున్న అటవీ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ దుస్థితి నెలకొందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు లేనందున అటవీ ప్రాంతంలో వన్యప్రాణులకు నీటి వసతి కరువైంది. ఈ నేపథ్యంలో గ్రామాల్లోకి వస్తున్నాడంతో మృత్యువాత పడక తప్పడం లేదు. ఇప్పటికైనా అటవీ ప్రాంతంలో అక్కడక్కడ నీటి వసతిని వన్యప్రాణులకు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

## సీఐ, ఎస్ఐలకు ఆత్మీయ సన్మానం




**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్, మర్రిపాడు ఎస్ఐ కాసుల శ్రీనివాసరావులను శుక్రవారం ఇర్లపాడు టీడీపీ నాయకులు గుర్రం నాగేశ్వరరావు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీటీ ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టీడీపీ బీసీసెల్ నాయకులు ఎలగల వెంకటేశ్వర్లు యాదవ్ సీఐ, ఎస్ఐను సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలో శాంతి భద్రతలను కాపాడాలని కోరారు. న్యాయం వైపు నిలబడి విధులు నిర్వహిస్తామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటామని వారికి తెలియజేశారు. దీంతో టీడీపీ నాయకులు సీఐ, ఎస్ఐలకు అభినందనలు తెలిపారు.

## మొక్కు తీర్చుకున్న ఆనం అభిమాని



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని చిలకపాడు గ్రామానికి చెందిన ఆనం అభిమాని శుక్రవారం ముక్కు తీర్చుకున్నాడు. ఆత్మకూరు ఎమ్మెల్యే, దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెంగమాంబతల్లి అనుగ్రహంతో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి దక్కాలని బొర్రా పెదనారాయణరెడ్డి మొక్కుకున్నాడు. ఈ తరుణంలో అమ్మవారి ఆశీస్సులతో ఆనం ఎమ్మెల్యేగా, మంత్రి పదవి దక్కడంతో మొక్కును ఆ అభిమాని తీర్చాడు. అందుకు చిలకపాడు పంచాయతీ టీడీపీ కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలియజేశారు.

# నేడు పింఛన్ల పంపిణీ



- ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా యంత్రాంగం
- జిల్లాలో 3,10,700 మంది పెన్షనర్లకు రూ.131.41 కోట్లు నగదు పంపిణీ : కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో శనివారం రోజున జిల్లా వ్యాప్తంగా పెన్షన్లను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీన ఆదివారం కావడం, ఆ రోజు ఉద్యోగులకు సెలవు దినం కావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని, గ్రామాల్లో లేకపోవడం వల్ల సామాజిక పెన్షన్లు ఆగస్టు 31వ తేదీన అందకపోతే సెప్టెంబర్ 2వ తేదీన (సోమవారం) అందరికీ అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. జిల్లాలో 3,10,700 మందికి 131 కోట్ల 41 లక్షల 75 వేల 500 రూపాయలు పెన్షన్ అందజేయనున్నామ ని కలెక్టర్ తెలిపారు. 99 శాతం మందికి శనివారమే అందజేయడం జరుగుతుందన్నారు. అధికారులు ఉదయం 6 గంటలకే పెన్షనర్ల ఇళ్ళ వద్దకే వెళ్లి పెన్షన్లు ఇస్తారని, అందువల్ల పెన్షనర్లు తమ ఇళ్ళ వద్ద అందుబాటులో ఉండాలన్నారు. శనివారం తీసుకోకుండా ఎవరైనా మిగిలి పోతే వారికి 2వ తేదీ సోమవారం అందజేస్తారని కలెక్టర్ తెలిపారు. పెన్షన్ల పంపిణీకి సంబంధించిన అధికారులందరికీ ఆదేశాలు ఇచ్చారు.

## తహసిల్దార్ కార్యాలయానికి ఆనం చిత్రపటం అందజేత



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడు తహసిల్దార్ కార్యాలయానికి ఆంధ్రప్రదే శ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారా యణ రెడ్డి చిత్ర పటాన్ని ఇర్లపాడు గ్రామానికి చెందిన ఆయన వీరాభిమాని దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి తహసిల్దార్ స్వప్నకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆత్మకూరు అభివృద్ధి ప్రధాత మెట్ట ప్రాంత ఆశాజ్యోతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డిపై ఉన్న అభిమానంతో ఆయన చిత్రపటాన్ని తహసిల్దార్ కార్యాలయానికి అందించడం జరిగిందని, ఆత్మకూరును అన్ని రంగాలలో అభివృద్ధి చేయగల ఏకైక నాయకుడు ఆనం అని, గత ప్రాంత వాసులకు తాగు, సాగునీరు అందిం చేందుకు ఆయన కృషి ఎనలేనిదని, రైతన్నలకు ఇచ్చిన మాట ప్రకారం చివరి ఎకరాకు కూడా సాగునీరు అందించేందుకు ఆయన శక్తివంచన కృషి చేయగలరని ఇంకా మహోన్నతమైన పదవు లను అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని కోరుతూ ఆయన చిత్రపటాన్ని అందించడం చాలా అదృష్టమని ఆయన తెలిపారు.

## మోడల్ పాఠశాలలో వన మహోత్సవం



**అనుమసముద్రం పేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని మోడల్ పాఠశాల జూనియర్ కాలేజ్ ఆవరణంలో హెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మామిడి, వేప, టేకు చెట్లు నాటారు. విద్యార్థులకు వన మహోత్సవ కార్యక్రమం ఆవశ్యకతను గురించి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదీపు అవగాహన కల్పించారు. అలాగే వనాలు పెంచే ఉద్దేశంతో సమూహంగా అధిక సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వన మహోత్సవం అంటారని, మానవుని మనుగడకు అవసరమైన వాటిలో అతి ముఖ్యమైనవి చెట్లని తెలిపారు. చెట్లు యొక్క ఆవశ్యకతను తెలుసుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. హెడ్స్ సంస్థ డైరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. భూమిపై ఆరోగ్యకరమైన వాతావరణాన్ని జీవితాన్ని నిలబెట్టడానికి చెట్లు చాలా ముఖ్యమైనవని, చెట్లు ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేస్తాయని, కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహిస్తాయని, వన్యప్రాణులకు నివాసాన్ని అందిస్తాయని తెలిపారు. వాతావరణాన్ని నియంత్రించడంలో చెట్లు సహాయపడతాయని, చెట్లు వివిధ పరిశ్రమలకు ఆహారం, ఆశ్రయం, ఇంధనం, ముడి పదార్థాలను అందించడంతో సహా మానవునికి ప్రయోజనాలను అందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పెంచలయ్య, రమేష్, శివ, నరసింహారావు, ఉపాధ్యాయులు, కాలేజీ, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వింజమూరు విద్యార్థినులకు ప్రతిభా అవార్డులు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక జడ్పీ బాలికలఉన్నత పాఠశాలలో క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థినులకు క్రీడా దినోత్సవం సందర్భంగా నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో అవార్డులు ప్రదానం చేసారు. డీఎస్‌డీఒ యతిరాజులు శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. జ్ఞాపికను తీసుకున్న వారిలో అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించిన వెంకట వర్షిణి, జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించిన భవ్యశ్రీ, సిహెచ్ తనుశ్రీ, మౌనిక, కె.భవ్యశ్రీ ఉన్నారు. ప్రతిభా పురస్కారాలు పొందిన వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండే వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు రజని, విలాసిని అభినందించారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఎస్ఐ వీర ప్రతాప్



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పోలీసు స్టేషన్‌లో కొత్తగా బాధ్యతలు తీసుకున్న ఎస్ఐ వీర ప్రతాప్ శుక్రవారం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను ఆయన గెస్ట్‌హౌస్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్ష ణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ట్రాఫిక్ నియంత్రణకు, అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకునే విషయాలపై దృష్టి సారించాలన్నారు.

## ఎస్ఐను సన్మానించిన ఎంపీటీసీలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్రవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై శ్రీనివాసరావును చిన్నమాచనూరు పంచాయితీ టిడిపి ఎంపీటీసీ టమటం గురువారెడ్డి మాజీ ఎంపీటీసీ విండేలా ఓబుల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు ఈశ్వర్ రెడ్డి, రమేష్ రెడ్డి, ఒంగోలు రమణారెడ్డి, మండవ వెంకటరామయ్య, మండవ రామ్మోహన్, కొమ్మి జయచంద్ర, తలపునేని శ్రీను, కుంకు రసూల్ ఉన్నారు.

## మొక్కలు నాటే విధానాన్ని అలవర్చుకోవాలి

### మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసరావు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మొక్కలు నాటే విధానాన్ని అలవర్చుకొని పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసరావు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం మర్రిపాడు పోలీస్ స్టేషన్లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ఎస్ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో చెత్తను పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం స్టేషన్లో మొక్కలను నాటారు. ప్రతి ఇంటిలో ఓ మొక్కను పెంచాలని కోరారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందుకు సంబంధించి విద్యార్థులకు తల్లిదండ్రులు ఇంటి వద్ద మొక్కల పెంపకం యొక్క ఆవశ్యకతను వివరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాలకు అనుమతులు తప్పనిసరి

### ఆత్మకూరు సీఐ గంగాధర్



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** రాబోయే వినాయక చవితికి గ్రామాల్లో విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఆత్మకూరు సిఐ గంగాధర్ తెలిపారు. ఆయన శుక్రవారం మర్రిపాడు పోలీస్టేషన్ను ఆకస్మిక తనిఖీ చేసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వినాయక చవితికి విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు తప్పకుండా స్థానిక పోలీస్ స్టేషన్లో అనుమతి తీసుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో అర్జీ ఇచ్చేటప్పుడు విగ్రహాన్ని ఎవరు పెడుతున్నారు.. ఎన్ని రోజులు పెడుతున్నారు.. నిమజ్జనం ఎక్కడ చేస్తున్నారు అన్న విషయాలు తప్పనిసరిగా సూచించాలన్నారు. దీంతోపాటుగా డీజే, పాటకచేరి తదుపరి కార్యక్రమాలు నిషేధించడం జరిగిందన్నారు. గ్రామాల్లో నిర్వహించే విగ్రహాల మండపాల వద్ద కానిస్టేబుల్‌ను కూడా నియమించడం జరుగుతుందని తెలిపారు. అందుకు సంబంధించి మండల ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. నిబంధనలు అతిక్రమిస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎస్ఐను సన్మానించిన జనసేన నాయకులు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండల నూతన ఎస్సైగా నియమితులై బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావును శుక్రవారం ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఉప ఇంచార్జ్ డబ్బు కొట్టు నాగరాజు యాదవ్ సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతి భద్రతలను కాపాడాలని ఎస్ఐను కోరారు. అందుకు ఆయన తప్పకుండా కృషి చేస్తానని, న్యాయం వైపు నడుస్తానని హామీ ఇచ్చారు. అందుకు జనసేన నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నగేష్ యాదవ్, రాజు, మండల యూత్ అధ్యక్షులు నాగేష్, వాసు, వినీత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి : ఎంపీపీ




**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలంలోని పంచాయతీలలో పలు సమస్యలు నేటికీ అపరిష్కృతం గానే ఉన్నాయని పరిష్కరణకు పాలకవర్గం దృష్టి సారించాలని అనంతసాగరం మండల ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ అన్నారు. మండల కేంద్రమైన అనంతసాగరంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మండలంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆయా శాఖల అధికారులు పురోగతి నివేదికలను సమావేశంలో వివరించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని పంచాయతీ అధికారులకు సూచించారు. అనంత సాగరంలో వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారని, అది పర్యావరణానికి, జన సంచారానికి విఘాతం కలిగిస్తుందని ఇంచార్జ్ ఈవోపీఆర్డి రమేష్ అన్నారు. గౌరవరం ఎంపీటీసీ కాలువ నర్సింలు మాట్లాడుతూ 923వ సర్వే నంబర్‌లో వంక పోరంబోకు ఉందని అది ఆక్రమునకు గురికాకుండా పక్క సర్వే నిర్వహించాలని కోరారు. రైతులకు ప్రయోజన ప్రయోజనం కలిగేలా ఉత్తర కాలువతో అను సంధానిస్తూ లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయాలని తద్వారా 700 ఎకరాల సాగునీటి కష్టాలు తీరుతాయని కోరారు. పీహెచ్సీ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. వైద్య సేవల నిర్వహణలో రాజకీయాల జోక్యం ఎక్కువైందని, ప్రతిదీ అలా చూడటం చేయడం సరికాదని అన్నారు. మండలంలో నిర్ణిత టార్గెట్‌ను మించే వ్యాక్సినేషన్ ప్రక్రియ పూర్తి చేశామని తెలిపారు. వైద్య సేవలు విస్తృతం చేసేందుకు, ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు. బాల్య వివాహాలు మండలంలో జరుగుతుండడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. వివాహాల ద్వారా ఆరోగ్యపర సమస్యలు తలెత్తుతాయని గ్రామ సర్పంచులు ప్రజా ప్రతినిధులు వీటిని రూపుమాపేలా చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఏ.మధుసూదన్‌రావు, అధికారులు, సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీటీసీలు కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీ, సీఐ ఎస్ఐలకు ఘనసన్మానం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీ, సీఐ ఎస్ఐలను శుక్రవారం స్థానిక తెలుగుదేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఆత్మకూరు డీఎస్పీ కె.వేణుగోపాల్, సీఐ జి.గంగాధరరావు, ఎస్ఐ షేక్ జిలానీలను టీడీపీ నాయకులు శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు ప్రాంత శాంతి భద్రతలు, నేరాల అదుపు, ట్రాఫిక్ తదితర అంశాల గురించి వారు చర్చించారు. విధుల నిర్వహణలో తమవంతు సంపూర్ణ సహకారం అందిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి చంద్రా వెంకటసుబ్బానాయుడు, టీడీపీ నాయకులు తిరుపతి నాయుడు, సీతారామయ్య, దామినేని పెంచల నరశింహులు నాయుడు, పచ్చా వెంగయ్య నాయుడు, ఇప్పుగుంట పెంచలయ్య, ఎం.విష్ణువర్ధన్‌రెడ్డి, పి.ఆదిరెడ్డి, ఆర్.వెంకటేశ్వర్లు, గొర్లరవి, వజ్రమ్మ, కోటేశ్వరమ్మ, జూగుంట చినకొండయ్య, సిహెచ్.నరేష్, కొండారెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీని సన్మానించిన టీడీపీ నాయకులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఇటీవల డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కె.వేణుగోపాల్‌ను శుక్రవారం తెలుగుదేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు. శాలువాలు, పుష్పగుచ్ఛాలతో వారు డీఎస్పీని సన్మానించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అదుపు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అన్ని విధుల్లో తమ వంతుగా సంపూర్ణ సహకారమందిస్తామని వారు డీఎస్పీకి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, పట్టణ టిడిపి ప్రధానకార్యదర్శి పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, టిడిపి నాయకులు పల్లవోలు జయాకర్, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, గంధళ్ళవేణు (కౌన్సిలర్), తోడేటి వెంకటయ్య, అంబటి నాగేశ్వరరావు, దక్కా మల్లికార్జున, దాసరి మధుసూధనరావు, పాలేటి శేషారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహాలక్ష్మి ఆలయంలో వేడుకలు



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని, కోడూరు పంచాయతీ మహాలక్ష్మి పురం గ్రామంలో, శ్రీ మహాలక్ష్మి దేవి ఆలయంలో శుక్రవారం నాడు వైభవంగా శ్రావణమాస వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా క్రమం తప్పకుండా భక్తులు దాతల సహకారంతో ఉభయకర్తలు కొంజేటి నారాయణ బైనబోయిన శ్రీనివాసులు యాదవ్, బైన బోయిన రవీంద్ర గ్రామస్తులు సంయుక్తంగా కలిసి నాలుగు రోజులపాటు అమ్మవారికి వరలక్ష్మీ వ్రతంతోపాటు శ్రావణమాస వేడుకలు నిర్వహిస్తున్నట్లు, ఆలయ భక్తులు బైన బోయిన శ్రీనివాసులు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బైనబోయిన సుధాకర్, ఆలయ అర్చకులు వరప్రసాద్ మహిళలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో క్లీన్ అండ్‌గ్రీన్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు స్థానిక డీఎస్పీ వేణుగోపాల్, సీఐ గంగాధరరావు, ఎస్ఐ జిలానీలు తమ సిబ్బందితో కలిసి స్టేషన్ ఆవరణను శుభ్రం చేశారు. అనంతరం ఆవరణలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా డీఎస్పీ వేణుగోపాల్ మాట్లాడుతూ.. నిత్యం ప్రజలు విచ్చేసే పోలీస్‌స్టేషన్ ఆవరణను శుభ్రంగా ఉంచాలని, పచ్చదనం వెల్లివిరియాలన్న లక్ష్యంగా తమ ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాలివ్వగా తాము క్లీన్‌అండ్‌గ్రీన్ కార్యక్రమం నిర్వహించామని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.

## ఆత్మకూరులో పెండింగ్ గృహాల సర్వే



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలో గతంలో మంజూరైన పక్కాగృహాల వివరాలు సేకరించేందుకు మండల హౌసింగ్ ఏఈ శరత్‌చంద్ర సర్వే నిర్వహిస్తున్నారు. మండలంలోని నువ్వురుపాడులో గతంలో నిర్మాణాలు ప్రారంభించి బిల్లులు రానందున పనులు నిలిచిపోయిన గృహాలను పరిశీలించారు. ఏఏ దశల్లో ఉన్నాయో ఆయన పరిశీలించి నమోదు చేసుకున్నారు. 2014-19కాలంలో పేదలకు మంజూరైన గృహాలకు పలుచోట్ల బిల్లులు చెల్లించనందున పనులు నిలిచిపోయాయి. అలాంటి గృహాల వివరాలను సేకరించి ప్రత్యేకంగా యాప్‌లో నమోదు చేసి ప్రభుత్వానికి పంపుతామని, బిల్లులు చెల్లింపుకు చర్యలు తీసుకుంటారని ఏఈ శరత్‌చంద్ర పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో, స్టేషన్ హౌస్ ఆఫీసర్ వీరేంద్రబాబు ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించి, ఈ సందర్భంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి వరిగొండ పంచాయతీ తెలుగుదేశం పార్టీ నేతలు చిన్న బాబిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వన మహోత్సవం సందర్భంగా పర్యావరణం పరిశుభ్రతలో భాగంగా మొక్కలను నాటడం జరిగిందని ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటాలని తెలియజేశారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో మంత్రి, జడ్పీ చైర్ పర్సన్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ కొత్తూరు లోని నగరవనం నందు వన మహోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పొంగూరు నారాయణ, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓ ఇతర జిల్లా అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొనడం జరిగింది.

# ప్రజల మనస్సులో నిలిచిపోయే వ్యక్తి బాలయ్యబాబు



- చలనచిత్ర రంగంలో బాలకృష్ణ 50 సంవత్సరాలు పూర్తి
- నెల్లూరు నర్తకీసెంటర్‌లో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్టింగ్
- కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ
- నేను కొలిచే దైవం సాయిబాబా ఆశీస్సులతో.. నాకు కనిపించే
- దేవుడు బాలకృష్ణ నిండునూరేళ్లు బాగుండాలని ఆకాంక్షించిన కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి



**నెల్లూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** చలనచిత్రరంగంలో నందమూరి బాలకృష్ణ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నెల్లూరు నర్తకీసెంటర్‌లో భారీ కార్యక్రమాన్ని బాలకృష్ణ సేవసమితి అధ్యక్షులు, టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ హాజరయ్యారు. భారీ జనసందోహం నడుమ కోలాహలంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. భారీ కేక్‌ను మంత్రి నారాయణ, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. చలనచిత్రరంగంలో బాలకృష్ణ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నెల్లూరు నర్తకీసెంటర్‌లో భారీ కార్యక్రమాన్ని నిర్వహించిన కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని మంత్రి నారాయణ అభినందించారు. తెలుగు ప్రజల మనస్సు ల్లో నిలిచిపోయిన వ్యక్తి బాలకృష్ణ అని కొనియాడారు. నందమూరి తారక రామా రావు తర్వాత అంతటి ఘనకీర్తిని బాలకృష్ణ గడించారన్నారు. సుదీర్ఘ సినీ ప్రస్తానంలో బాలయ్య ఎన్నో పాత్రలు పోషించి ప్రేక్షకులను, అభిమానులను అలరించారని అభినందించారు. అదేవిధంగా బాలకృష్ణ తన తల్లిగారి పేరు మీద క్యాన్సర్ హాస్పిటల్ ఏర్పాటు చేసి పేదప్రజలకు విస్తృతంగా వైద్యసేవలను అందిస్తున్నారని కొనియాడారు. అటు సినీరంగంలో, ఇటు రాజకీయ రంగంలో గుర్తుండిపోయే వ్యక్తి బాలకృష్ణ అని అన్నారు. ఉన్నది ఉన్నట్లు మాట్లాడే ముక్కుసూటి మనస్తత్వం కలిగిన బాలయ్య బాబు మరింత ఉన్నతస్థితికి చేరాలని ఆకాంక్షించారు. అనంతరం కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. బాలయ్య బాబు నా ఊపిరి అని అన్నారు. 1974లో తాతమ్మకల సినిమా ద్వారా చిత్ర రంగంలోకి విచ్చేసిన బాలయ్య.. నేటికీ 50 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. త్వరలో హైదరాబాద్‌లో సినీపరిశ్రమ మొత్తం వైభవంగా బాలకృష్ణకు సన్మాన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రపంచంలో ఏ హీరో కూడా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భం లేదని కోటంరెడ్డి అన్నారు. ఓ వైపు సినీరంగం, మరో వైపు రాజకీయరంగం, ఇంకోవైపు అమ్మపేరుతో క్యాన్సర్ హాస్పిటల్‌ను విజయవంతంగా అన్నింటిలో ముందుకు కొనసాగుతున్నారని కొనియాడారు. వరుసగా హ్యాట్రిక్ కొట్టిన ఎమ్మెల్యే, 50ఏళ్లు సినీ ఫీల్డ్‌లో ఉన్న ఏకైక వ్యక్తి బాలయ్యబాబు అని తెలియజేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ అండతో బాలకృష్ణ ముందుకెళుతున్నారని తెలిపారు. నేను కొలిచే దేవుడు సాయిబాబా ఆశీస్సులతో.. నాకు కనిపించే దేవుడు బాలకృష్ణ నిండు నూరేళు ఆయురారోగ్యాలతో సుఖ సంతో షాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో బాల కృష్ణ అభిమానులు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## శనివారం అంటే వెంకన్నకి ఎంతో ఇష్టం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** తిరుమలలోని ఏడుకొండల పై వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి లక్షలాది మంది భక్తులకు నిత్యం దర్శనమిస్తూ వారి కోరిక నెరవేరుస్తూ వారి కోరికలను తీరుస్తూ తిరుమల తిరుపతి దేవస్థానానికి భక్తులను రప్పించుకుంటూ వారి చేసే పూజలను స్వీకరిస్తూ, వారి కోరికలు తీరుస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం భారతదేశంతో పాటు ప్రపంచ దేశాల నుండి వచ్చే భక్తులకు కొలువైయున్నాడు. శ్రీ వెంకటేశ్వర స్వామికి శనివారం అంటే ప్రీతికరం ఓంకారం ప్రభావించిన రోజు శనివారం. శనివారం ఎవరైతే శ్రీనివాసుని భక్తిశ్రద్ధలతో పూజిస్తారో వారిని పీడించనని శనీశ్వరుడు వెంకటేశ్వర స్వామికి వాగ్దానం చేసిన రోజు కూడా శనివారం. శ్రీ వెంకటేశ్వరస్వామి శ్రీ మహాలక్ష్మిని తన వక్ష స్థలాన నిలిపిన రోజు శనివారం. శ్రీనివాసుని భక్తులు మొట్టమొదటిసారి ధరించిన రోజు శనివారం. ఆలయ నిర్మాణం చేయమని శ్రీవెంకటేశ్వరుడు తొండమన్ చక్రవర్తికి ఆజ్ఞ ఇచ్చిన రోజు శనివారం. శ్రీ శ్రీనివాసుని సుదర్శనం పుట్టినరోజు శనివారం. శ్రీనివాసుడు ఆలయ ప్రవేశం చేసిన రోజు శనివారం. శ్రీనివాసుడు పద్మావతి దేవిని వివాహమైన రోజు శనివారం. అందుకే భక్తులు శనివారం రోజు వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకోవాలని తపించి పోతారు.

## కోడూరు బీచ్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగింపు



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని, కొత్త కోడూరు సాగర తీరంలో శుక్రవారం సర్వేపల్లి నియోజకవర్గ, జనసేన పార్టీ బాధ్యులు, బొబ్బేపల్లి సురేష్ నాయుడు, జనసేన వీర మహిళా గుమ్మినేని వాణి భవాని నాయుడు, ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అగ్రనేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని, బీచ్ వద్ద పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. తీరం వద్ద పేరు కొనిపోయిన చెత్త ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి ప్రత్యేక చెత్త కుండి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ఆశయాలతో, అడుగుజాడల్లో తాము పని చేస్తూ పార్టీని అభివృద్ధి పథంలో తీసుకుపోతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి గూడూరు జనసేన పార్టీ మండల అధ్యక్షులు సందీప్ నాయుడు, పల్లం రాజేష్, పర్వతాల సుబ్రహ్మణ్యం, పామంజి బుచ్చిబాబు, ముత్యాల అభి,ఇతర జనసేన కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జలదంకి ఎస్ఐని కలిసిన టీడీపీ నాయకులు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండల ఎస్ఐగా నూతనంగా భాధ్యతలు స్వీకరించిన సయ్యద్ లతీపున్నీసాని జలదంకి మండల టీడీపీ నాయకులు, సోమవరప్పాడు సచివాలయం టీడీపీ నాయకులు మర్యాదపూర్వంగా కలిసిన శాలువాతో ఘనంగా సన్మానించారు. జలదంకి మండలం టీడీపీ అధ్యక్షులు పులిగుంట్ల మదన్ మోహన్‌రెడ్డి, సోమవరప్పాడు తెలుగుదేశం నాయకులు మావిళ్ల మదన్ మోహన్, పసల అశోక్ ముప్పా శ్రీహరి తదితరులు ఎస్ఐ లతీపున్నీసాని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఏదైనా సమస్య వచ్చిన వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. వెంటనే ఎస్సై స్పందించి ఏ సమస్య వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని నాయకులకు హామీ ఇచ్చారు.

## సిద్ధేశ్వరాలయంలో చోరీ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం జలాశయం ఆవరణలో ఉన్న సిద్ధేశ్వరాలయంలో ఉన్న హుండీ తాళం తీసి నగదు చోరీ చేసిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకొంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. గుర్తుతెలియని వ్యక్తులు ఆలయ ప్రధాన గేటు తాళాలను తొలగించి లోపలికి ప్రవేశించారన్నారు. అనం తరం అక్కడే ఉన్న హుండీ తాళాన్ని తీసి అందులోని నగదు చోరీ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.

## చిన్నపిల్లల భిక్షాటనపై స్పెషల్ డ్రైవ్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లా బాలల సంరక్షణ విభాగం డీసీపీఓ బి.సురేష్ జిల్లాలో పిల్లలతో బిక్షాటన చేసే వారి పైన స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం కోసం బి.సురేష్ అధ్యక్షతన జిల్లాలోని ఆర్టీసీ బస్సు స్టాండ్, వీఆర్‌సీ సెంటర్, ఆత్మకూరు బస్టాండ్, గాంధీ బొమ్మ కూడళ్ళలో డ్రైవ్ చేసి 10 మంది పిల్లలతో బిక్షాటన చేసే వారిని గుర్తించి వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచి వారిపైన చిన్న బజార్ పోలీస్ స్టేషన్‌లో సెక్షన్ 76 జేజే యాక్ట్-2015 చట్టం ఎంప్లాయ్ చైల్డ్ బెగ్గింగ్ కింద కేసు నమోదు చేపించి చైల్డ్ వెల్ఫేర్ కమిట్టీ ఆర్డర్స్ ద్వారా ఒక పాపను శిశు గృహలో ఇద్దర్ని సర్వీస్ హోమ్‌లో చేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏంటి హ్యూమన్ ట్రాఫికింగ్ సిబ్బంది హరిబాబు, సతీష్, ప్రసాద్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ టి.మాధవి, మెంబర్స్ నిహారిక, రాజ్యలక్ష్మి, శ్రీనివాసరావు, డీసీపీయూ సిబ్బంది సుమలత, పావని, రత్నం, సుజాత ఉమెన్స్ పిఎస్ సుప్రజ పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ఆంగ్ల సామర్థ్యాలను పెంపొందించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆంగ్ల సామర్థ్యాల పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ షేక్ మస్తాన్వలి సూచించారు. శుక్రవారం మండలంలోని దుంపవారిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల యొక్క అభ్యసన, పఠనా సామర్థ్యాలను పరిశీలించారు. అనం తరం వనమహోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉదయ్‌కుమార్, రామకృష్ణ, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# సృష్టిలో 'అమ్మ' అనే పదం వున్నంతవరకు తెలుగు బ్రతికే వుంటుంది

- తెలుగంటే 35 మార్కుల అవసరం కాదు.. మూడు జన్మల పుణ్యఫలం
- శ్రీ చైతన్య స్కూల్‌లో ఘనంగా తెలుగుభాష దినోత్సవ వేడుకలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ లో శుక్రవారం వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగుభాష దినోత్సవ వారంతపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు తెలుగు భాష ప్రాముఖ్యత గురించి ఉపన్యసించారు. అనంతరం ప్రిన్సిపాల్ హరీష్ మాట్లాడుతూ తెలుగు భాష అంటే 35 మార్కుల అవసరం కాదని, మూడు జన్మల పుణ్యఫలమని అన్నారు. తెలుగు భాష అమ్మ భాష లాంటిదన్నారు. సృష్టిలో అమ్మ అనే పదం వున్నంత కాలం తెలుగు భాష బ్రతికే వుంటుందన్నారు. తేనెలొలుకు తియ్యని భాష తెలుగు అన్నారు. తెలుగు భాషలో వున్న వైవిధ్యం, మమకారం, నుడికారం, గమ్మత్తులు, చమత్కారాలు మరే భాషలో లేవన్నారు. మన ఛందస్సు తెలుగు భాషకు తేజస్సును, తెలుగు మాటకు ఉషస్సును తెస్తోందన్నారు. తెలుగు భాష కీర్తి గురించి ఒక్క మాటలో చెప్పాలంటే తెలుగు కీర్తి ముందు హిమాలయాల ఎత్తు కూడా తక్కువేనన్నారు. అనంతరం తెలుగు భాష పై నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కవుల వేషధారణలో పలువురు చిన్నారులు అలరించారు. సాంప్రదాయమైన నృత్యాలు, పాటలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. తెలుగు భాష దినోత్సవ వేడుకలను తమ స్కూల్‌లో వారం రోజులపాటు వైభవంగా నిర్వహించాలని నిర్ణయించుకున్నామన్నారు. రోజుకో అంశంతో తెలుగు ప్రాముఖ్యతను విద్యార్థులకు చాటి చెప్పే ఉద్దేశంతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా తెలుగు ఉపాధ్యాయులు వెంకట రాయులు, సుబ్బలక్ష్మిలను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శ్రీకాంత్, ఆర్ఐ శ్రీనివాసుల, డీన్, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి




**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా కావలిలో 31,1,2, తేదీల్లో ఘనంగా నిర్వహిస్తున్నామని జనసేన నాయకులు శుక్రవారం స్థానిక జర్నలిస్ట్ క్లబ్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. శనివారం 40 వార్డుల్లో పట్టణ అధ్యక్షులు పబ్బాసాయి విటల్, జిల్లా కార్యదర్శి సమ్మన వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో వార్డుల అధ్యక్షులు సమక్షంలో పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. అలాగే సెప్టెంబర్ 1వ తేదీన ఆదివారం వీర మహిళ లక్ష్మీకవిత ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా వైద్యశాల నందు శానిటేషన్‌లో పనిచేస్తున్న మహిళలకు వస్త్రాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. అలాగే సెప్టెంబర్ రెండో తేదీన సోమవారం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కావలి బ్రిడ్జి సెంటర్ నందు ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మెగా బ్లడ్ క్యాంపు, కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొంటారని, అలాగే జిల్లా నుంచి జనసేన పార్టీ నాయకులు కూడా పాల్గొంటారని తెలిపారు. సెప్టెంబర్ రెండో తేదీన పట్టణంలోనే అన్నా క్యాంటీన్ నందు జనసేన పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో టిఫిను రెండు పూటలా భోజనం ఉచితంగా పేదలకు అందిస్తున్నట్లు చేపట్టారు. ఈ కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రవికుమార్ నాగరాజు, శ్రావణ్ రాజేష్, కిష్టయ్య వెంకటేశ్వర్లు, పవన్, సమీ, రమణయ్య, శ్రీనివాసులు, భాస్కరరావు, శీనులు పాల్గొన్నారు.

## ఘనంగా గిడుగు రామ్మూర్తి జయంతి వేడుకలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో శ్రీ మేధా జూనియర్ కళాశాలలో శుక్రవారం తెలుగు భాష దినోత్సవం మరి జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా శ్రీ మేధా కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు వివిధ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అలాగే కళాశాల సిబ్బంది మాట్లాడుతూ, గిడుగు రామ్మూర్తి చేసిన కృషి పట్టుదల లాగే జాతీయ క్రీడా దినోత్సవం గురించి పిల్లల్లో మనోధైర్యాన్ని ఉత్సాహాన్ని పెంపొందించేందుకు తగిన సలహాలు ఇచ్చారు. కళాశాల కరస్పాండెంట్ జానకిరామ్ పాల్గొని తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లోకేష్ ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పరిస్థితులపై ఎస్ఎంసీ చైర్మన్ వినతి

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం సోమశిలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిస్థితులపై శుక్రవారం ఎస్ఎంసి చైర్మన్ జి.రాధా ఎంపీడీవోకు వినతి పత్రం సమర్పించారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి సోమశిల పర్యటనలో భాగంగా హెలిప్యాడ్ ఏర్పాటుతో పాఠశాల రూపురేఖలు దెబ్బతిన్నాయని, వాటిని పరిష్కరించాలని కోరారు. వాహన రాకపోకలు జరిగేందుకు పాఠశాల ప్రహరీ గోడను తొలగించారని, పాఠశాల క్రీడా మైదానం గోతులతో అధ్వానంగా ఉందని వాటికి పూర్వ వైభవం వచ్చేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో ఆమె విన్నవించారు. సమస్య పరిష్కారణకు తన వంతు కృషి చేస్తానని జిల్లా అధికారులకు నివేదిస్తానని ఎంపీడీవో హామీ ఇచ్చారు.



## రేపు ఉచిత నేత్ర శిబిరం

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** విడవలూరుకు చెందిన మన సేవా సంస్థ, రెడ్ క్రాస్ సంయుక్తంగా ఆదివారం ఉచిత నేత్ర శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మనసేవ సంస్థ నిర్వాహకులు దేవెళ్ల శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఈ శిబిరం నందు నెల్లూరుకు చెందిన పి.ఎల్ రావు మోడల్ కంటి వైద్యశాల వైద్యులు పాల్గొని ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఆపరేషన్లు అవసరమైన గుర్తించి ఉచితంగా ఆపరేషన్లుచేయటం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## వైసీపీ అభ్యర్థి ఖలీల్‌ను పరామర్శించిన కాకాని



**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** గుండెపోటుతో మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ ఖలీల్ అహ్మద్‌ను మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు. ఈ మేరకు శుక్రవారం నెల్లూరు నగరంలోని జెండావీధిలోని నగర వైసిపి ఇన్చార్జి మహమ్మద్ ఖలీల్ అహ్మద్ నివాసం చేరుకున్న మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆయన ఆరోగ్యంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక మైనారిటీ నాయకులు, తదితరులు ఉన్నారు.

## ఆదిలక్ష్మి అమ్మవారికి పల్లకి సేవ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వెంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు నాల్గవ శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ ఆదిలక్ష్మి అమ్మవారికి అభిషేకం, పల్లకి సేవ వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా జరిగాయి. అమ్మవారి అభిషేకం, పల్లకి సేవలకు ఉభయ కర్తలుగా దేవరపాలెం వాస్తవ్యులు వేమిరెడ్డి అశోక్ రెడ్డి, కుటుంబ సభ్యులు వ్యవహరించగా పై పూజా కార్యక్రమాలలో అర్చక సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐకి మత్స్యకార సంఘం సన్మానం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు పోలీస్ శాఖ సబ్ ఇన్స్‌పెక్టర్ విశ్వనాథ్ రెడ్డికి శుక్రవారం ఆత్మీయ సన్మానం జరిగింది. సర్వేపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మత్స్యకార కమిటీ విభాగం అధ్యక్షుడు అక్కయ్య గారి ఏడుకొండలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐగా ఆయన పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానం చేశారు. అనంతరం కొన్ని విషయాలను ఎస్ఐకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివ, వెంకటేశ్వర్లు, పవన్ కళ్యాణ్, వీసీఎస్, సురేష్, ఉదయ్, రవి, శ్రీకాంత్, భాను, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫించన్ల పంపిణీలో సీఎం ఆలోచన గొప్పది : మన్నేటి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పెన్షన్‌ల పంపిణీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపుగొప్పదని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గంగిరెడ్డి పల్లి లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కంటే ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వృద్ధాప్య పెన్షన్ల విషయంలో గొప్పగా ఆలోచిస్తున్నారని పేర్కొన్నారు రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ అవ్వ తాతల ముఖాల్లో చిరునవ్వులు చూసేందుకే సెప్టెంబర్ ఒకటో తారీకు ఆదివారం వస్తుండడంతో ఆగస్టు 31 తారీకునే 4000 రూపాయలు పెన్షన్ ఇచ్చేందుకు ఏర్పాటు చేశారని వివరించారు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు నాయకులు అధికారులు పాల్గొనాలని పిలుపునిచ్చారు అదేవిధంగా సెప్టెంబర్ రెండో తారీకు నుంచి మండలంలో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను ఈ సదస్సులలో అధికారుల



ద్వారా సరి చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.ఓబులరెడ్డి, గంగిరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, బాలిబోయిన రాజా తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, ప్రతిఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వనమహోత్సవంలో భాగంగా మండలంలోని గంగిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి నీరు పోసి కంచెలు ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దూరదృష్టితో వనమహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టాన్నారు. ఓవైపు కాలుష్యం చుట్టుముడుతోండగా, మరోవైపు ఆనారోగ్య సవ స్యలు ప్రజలను వెంటాడుతున్నాయన్నారు. రానురాను అడువుల విస్తీర్ణం సైతం తగ్గుతుండడంతో అనేక పరిణామాలు చోటుచేసుకొంటున్నాయన్నారు. ఈ తరుణంలో వాయు కాలుష్య నివారణకు ప్రతిఒక్కరు మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు ఓబులరెడ్డి, శ్రీరాములు, మట్ల రామయ్య, లక్ష్మయ్య, మన్నేటి గంగిరెడ్డి, సురేంద్ర, రవీంద్ర, కిరణ్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పాత ఫించన్ విధానాన్ని పునరుద్ధరించాలని నిరసన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని శుక్రవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నినాదాలతో కూడిన – నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. పోరాటాల సాధించుకున్న పాత 1 పెన్షన్ విధానం ఉద్యోగుల హక్కని, భిక్షకాదన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సైతం లెక్కచేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్‌ను అమలు చేయడం దారుణమన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని గత 20 ఏళు ్లగా ఉద్యోగ, ఉపాధ్యాయులు చేసిన పోరాటాల ఫలితంగా కొన్ని రాష్ట్రాల్లో అమలు చేశారని, రాష్ట్రంలో కూడా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం డిటీ జహీర్ ఖాన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో యూటిఎఫ్ నాయకులు ఎడమ తిరుపతయ్య, మీనిగ పణి, హనీష్, భోగ్యం శ్రీనివాసులు, జీ.సుబ్బారెడ్డి. ఎన్.రామకృష్ణ భాస్కరెడ్డి,




బాదరాబాషా, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాలను అధిగమించాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉపాధి హామీ పథకానికి సంబంధించిన లక్ష్యాలను అధికారులు, సిబ్బంది నూరు శాతం అధిగమించాలని క్లస్టర్ ఏపీడీ గాయత్రీదేవి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఉపాధి పథకం



కింద పెం పకం చేపడుతున్న పండ్లతోటలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. క్లస్టర్ పరిధిలో పండ్లతోటల పెం పకానికి సంబంధించి 1450 ఎకరాలు లక్ష్యం కాగా ఇప్పటివరకు 300 ఎకరాల్లో పూర్తయిందన్నారు. రైతులను ప్రోత్సహించి లక్ష్యం మేరకు పండ్లతోటల పెంపకం జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఉపాధి హామీ పను లకు హాజరయ్యే కూలీల సంఖ్యను పెంచాలన్నారు. గ్రామసభల్లో గుర్తించిన పనులకు సంబంధించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. త్వరలో జరగనున్న సామాజిక తనిఖీకి సంబంధించి రికార్డులను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాసులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంచినీళ్ల ట్యాంకర్లకు సరైన పత్రాలు ఉండడం లేదు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి మంచినీళ్లు ట్యాంకర్లలో కొన్నిటికి మాత్రం ప్రభుత్వపరమైన పత్రాలు లేకుండా ఉన్నాయని అటువంటి వాటిని గుర్తించి జరిమానా విధించి ప్రభుత్వానికి చెల్లింపులు చేశామని జిల్లా ప్రాంతీయ రవాణా శాఖ బ్రేక్ ఇన్స్‌పెక్టర్ స్వప్నిల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తన సిబ్బందితో కలిసి ముత్తుకూరు మండల కేంద్రం ప్రభుత్వ కళాశాల వద్ద వాహనాలు తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొన్ని ట్యాంకర్లకు జరిమాన విధించారు. అదేవిధంగా పత్రాలు పరిశీలించి సరిచేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బ్రేక్ ఇన్స్‌పెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం నిబంధనలు పాటించకపోతే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నేడే ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో 5959 సామాజిక పెన్షన్ గాను 2,55,42,500 రూపాయలను పంపిణీ చేయనున్నారు. నేడే ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమం ఒకటో తేదీ ఆదివారం అధికారులకు సెలవు దినం కావడం వలన ప్రభుత్వం ఫించన్లు దారులకు ఇబ్బంది కలిగించకుండా ఒక్కరోజు ముందే ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 31వ తేదీ పెన్షన్ అందని పెన్షన్ దారులకు సెప్టెంబర్ రెండో తేదీ ఫించన్లు అందించాలని నిర్ణయించింది. నెల్లూరు రూరల్‌లో ఫించన్ దారులు ఫించన్‌ను ఒక్కరోజు ముందే రావడం ఆనందాన్ని కలిగిస్తుందని ఫించన్ దారులందరూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం : ఎస్ఐ

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఏఎస్పేట ఎస్ఐ ఏ.సైదులు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం ఏఎస్ పేట పోలీస్ స్టేషన్లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ఎస్ఐ సైదులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో చెత్త చదారాలను పిచ్చి



మొక్కలను తొలగించారు అనంతరం స్టేషన్‌లో మొక్కలను నాటారు ప్రతి ఇంటిలో ఓ మొక్కను పెంచాలని కోరారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నజీర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐను కలిసిన టీడీపీ నేతలు

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఏ.సైదులును మండలంలోని టీడీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు మండలంలోని పొనుగోడు సర్పంచ్ గంగవరపు పద్మయ్య నాయుడు కుప్పురుపాడు సర్పంచ్ కొమ్మి



మహేష్‌లు ఎస్ఐను కలిసి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు.

## డిష్ వైర్ తగిలి చిన్నారి బాలునికి గాయాలు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం సంజీవ్ నగర్ గ్రామానికి చెందిన బాలుడు డిష్ వైర్ పట్టుకోగా విద్యుత్ షాక్ తగిలి గాయాల పాలయ్యాడు. వివరాల్లోకెళితే.. బాలుడు ఇంటి బయట ఆడుకుంటూ క్రిందపడి ఉన్న డిష్ వైర్ పట్టుకున్నాడు. వైర్లు విద్యుత్ సరఫరా అవుతుందో కరెంట్ షాక్ తగిలి చిన్నారి స్పృహ కోల్పోయాడు.



పిల్లవాడు కనపడకపోవడంతో అతని అమ్మమ్మ వెతకగా క్రింద పడిపోయి ఉండటాన్ని గమనించింది. కర్రతో డిష్ వైర్‌ను పక్కకు లాగి పిల్లవాడిని పుట్టబోతున్న అనంతసాగరం పిహెచ్సికి తరలించారు. విద్యుత్ షాక్కు కుడిచేతి చిటికెన వేలు కాలిపోయింది. అనంతసాగరం పీహెచ్సీ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి చిన్నారికి ప్రథమ చికిత్స చేసి ఆత్మకూరుకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం తరలించారు. ప్రాణాపాయస్థితి ఏమీ లేదని కుడిచేతి చిటికెన వేలు పూర్తిగా కాలిపోయిందని డాక్టర్ తెలిపారు.

## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం : సీఐ వేమారెడ్డి

**సంగం, మేజర్‌న్యూస్ :** పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సంగం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వేమారెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం



సంగం సర్కిల్ కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని సీఐ వేమారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ స్టేషన్ ఆవరణలో చెత్త చదారాలను పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం స్టేషన్లో మొక్క లను నాటారు ప్రతి ఇంటిలో ఓ మొక్కను పెంచాలని కోరారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీన్ కోవూరులో భాగస్వాములు కండి

- 30 ఏళ్ళ క్రితమే క్లీన్ అండ్ గ్రీన్ ద్వారా పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించిన చంద్రబాబు నాయుడు
- పర్యావరణ ఉద్యమ కారిణి సాలుమరద తిమ్మక్క స్ఫూర్తితో ఇంటికో చెట్టు నాటండి
- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** చెట్లు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత కూడా చూడాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరు మండల కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం మొక్కలు నాటి వనమహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సరిగ్గా 30 ఏళ్ళ క్రితం 1995 సెప్టంబర్ 1న సీఎంగా ప్రమాణం చేసిన అనంతరం క్లీన్ అండ్ గ్రీన్ పథకం ద్వారా రాష్ట్రంలో పరిశుభ్రత, పచ్చదనంపై ప్రజలకు అవగాహన కల్పించి చెట్లు పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సమతుల్యత సాధించవచ్చని ఆచరణలో అమలు చేసిన ఘనత చంద్రబాబుదేనని, ముఖ్యమంత్రి దార్శనికతను కొనియాడారు. చెట్లు వనమహోత్సవ కార్యక్రమం ద్వారా రాష్టంలో పచ్చదనం పెంచేందుకు కృషి చేస్తున్న సీఎం చందరబాబు నాయుడు, డిప్యూటి సీఎం, అటవీ శాఖ మాత్యులు పవన్ కళ్యాణ్‌లను అభినందించారు. కర్నాటక రాష్టంలో చెట్లు పెంచడం ద్వారా హరిత విప్లవానికి నాంది పలికిన పర్యావరణ ఉద్యమ కారిణి సాలుమరద తిమ్మక్క స్ఫూర్తితో ఇంటికో చెట్టు పెంచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. చెట్లు నరకడాన్ని ప్రతి ఒక్కరు అడ్డుకోవాలన్నారు. వృక్ష సంపద అంతరించిపోతే పీల్చేందుకు స్వచ్ఛమైన గాలి కరువై భవిషత్తులో భూమిపై వున్న జీవులన్నీ అంతరించిపోయే పరిస్థితి ఎంతో దూరంలో లేదని హెచ్చరించారు. చెట్లు విచక్షణా రహితంగా నరికివేస్తున్న కారణంగా భూతాపం పెరిగి పోయి ఋతువులు గతి తప్పుతున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలన్నారు. పర్యావరణ లక్ష్య సాధనలో భాగంగా ఇంటికో చెట్టు నాటి గ్రీన్ కోవూరు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రజానీకాన్ని కోరారు.

### కోవూరులోని బాలికోన్నత పాఠశాల సందర్శన

జిల్లా విద్యాశాఖాధికారితో కలిసి కోవూరులోని బాలికోన్నత పాఠశాల సందర్శించారు. బాలికల హాస్టల్, హైస్కూల్ ప్రాంగణానికి ప్రహారి గోడ మరియు మరుగుదొడ్ల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా నిర్మించేలా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖాధికారి శివరామ కృష్ణ, జెడ్ పి సిఇఓ కన్నమ నాయుడు, జిల్లా విద్యాశాఖాధికారి నాగరాజు, కోవూరు ఎంపిడిఓ శ్రీహరి, తహసీల్దారు నిత్యానంద బాబా, జెడ్పిటిసి తుమ్మల పార్వతి, కోవూరు సర్పంచ్ యాకసిరి విజయ, వేగూరు సర్పంచ్, అమరావతి, లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజ గోపాల్ రెడ్డి, ఎంపిటిసిలు నాగరాజు, కొల్లా సుధాకర్ రెడ్డి, టిడిపి రాష్ట కార్యదర్శి కృష్ణ చైతన్య, జిల్లా టిడిపి కార్యదర్శిచేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, టిడిపి మైనారిటి నాయకులు జమీర్, ఫిరోజ్, బిజెపి నాయకులు రాఘవేంద్ర, జనసేన నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కార్యాలయంలో వన మహోత్సవం



**నెల్లూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** వనమహోత్సవ కార్యక్రమములో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయం, క్యాంప్ ఆఫీస్లలో శుక్రవారం జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ మొక్కలు నాటారు. ప్రభుత్వం యొక్క ఆశయసాధనలో భాగంగా, 'వనమహోత్సవం-2024' అనే కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్‌ల యందు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించి, సుమారు 500పైగా మొక్కలను నాటడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ లలో ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటడంతోపాటు వాటిని పెంచే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. భావి తరాల వారికి మనం అందించే ఆస్తే ఈ గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం, తద్వారా కరువుకాటకాలు దూరం అవుతాయి అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అడవులను పెంచడం వలన కరువు కాటకాలు రాకుండా ప్రపంచం మనుగడతో పాటు, ప్రకృతి వైపరీత్యాలను నుండి కాపాడుకోగలమన్నారు. అనంతరం జిల్లా యస్.పి. గారితో పాటుగా పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ మొక్కలను నాటి మొక్కల సంరక్షణ కొరకు బాధ్యతలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సౌజన్య, అడిషనల్ ఎస్పీ (ఏఆర్) శ్రీనివాసరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటి సిఎం జన్మదిన వేడుకలు : జనసైనికులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కొణిదల పవన్ కళ్యాణ్ జనకల గోత్రం, డిప్యూటీ సీఎం, ఆంధ్ర ప్రదేశ్, జనసేన పార్టీ అధ్యక్షులు పేరిట మీద రాజ రాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజ లు జరిపించారు. అనంతరం జన్మదిన వేడు కలను జనసేన పార్టీ నెల్లూరు జిల్లా నాయకులు జనసేన జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ సూచనలతో పార్టీ నాయకులు వీర మహిళలు సమిష్టిగా నాలుగు రోజులు ఒక పండుగ వాతావరణంతో పవన్ కళ్యాణ్ ఆశయాలకు జనసేన పార్టీకి సిద్ధాంతాలు తెలియజేసే విధంగా జన్మదిన వేడుకలు చేయాలని నిర్ణయంతో శుక్రవారం మొదటి కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి టెంపుల్ వద్ద 101 టెంకాయలు కొట్టి అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఎంతో ఆలోచనతో ఆంధ్ర అభివృద్ధికి ఆరాటపడుతున్న ఆయన ఆశలు నెరవేరాలని కోరుకుంటూ ప్రార్థనలతో జన్మదిన వేడుకలు ప్రారంభించారు. ఈ నాలుగు రోజులు జిల్లా పార్టీ కార్యాలయం గోమతి నగర్ కేంద్రాలయంగా అనేక సేవా కార్యక్రమాలను, మొక్కలు నాటే కార్యక్రమాలను, ఆర్గాన్, బ్లడ్ డొనేషన్ జరిపి చివరి రోజున సెప్టెంబర్ 2న నర్తకి సెంటర్లో పెద్ద పండుగను తలపించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలతో జరగబోవు జనసేనను జన్మదిన వేడుకలను జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.



సూర్య www.suryaa.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, మనుబోలు, కొడవలూరు, కోవూరు, రాపూరు, ఇందుకూరుపేటలలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1, LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811


# ప్రజలందరూ మొక్కలు నాటాలి : ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో పెద్ద పావని రోడ్‌లో ఉన్న విక్రమ సింహ పురి పోస్ట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాలలో రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు శుక్ర వారం ఫారెస్ట్ అధికారులు సిబ్బంది కలసి వన మహో త్సవ కార్యక్ర మాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కావలి పట్టణంలో ప్రతి ఒక్కరు కూడా చెట్లు నాటే కార్యక్రమంలో ప్రజలు అందరూ భాగస్వాములై ప్రతి ఒక్కరు ఒక చెట్టును నాటి దాని దత్తతకు తీసుకొని పచ్చదనానికి ప్రాముఖ్యతను ఇవ్వాలని తెలిపారు. అలాగే కావలిలో ఉన్న 40 వార్డులో కనీసం 10,000 మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించి, పచ్చదనానికి ప్రాముఖ్యతను ఇవ్వాలని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు అన్యజాతుల మొక్కలను పెంచడం మానేసి దేశవళ్లిజాతుల మొక్కలే పర్యావరణానికి చేస్తాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గన్నేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ ఎన్.వెంకటస్వామి, ఆత్మకూరు రేంజ్ సోషల్ ఫారెస్టరీ రేంజ్ ఆఫీసర్ ఏ.మల్లికార్జున రావు ప్రధానోపాధ్యాయులు ఏ.మాలకొండయ్య ఆధ్వర్యంలో శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మాలకొండయ్య మాట్లాడుతూ.. చెట్లు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అన్నారు మరియు ప్రకృతి సౌందర్యంపై అవగాహన కల్పించడం ద్వారా ప్లాస్టిక్ నిషేధంపై తగ్గించడం, పునర్వినియోగం, చేయడం, రీసైకిల్, అనే భావనలను ప్రోత్సహించి విద్యార్థులను, పర్యావరణాన్ని పెంపొందించడం ద్వారా భూమిని గౌరవించడం, ప్రేమించడం ద్వారా భారతదేశ సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిబింబించే గొప్ప సాంప్రదాయ జాతీయ పండుగని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని సూచించారు ఈ కార్యక్రమంలో మర్రిపాడు విఆర్వో సౌజన్య విద్యా కమిటీ చైర్మన్ రత్తయ్య సుధా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.